RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 322

ఆదివారం
నవంబర్ 30, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00




అతివేగమే ప్రమాదం

4లో..

# వరంగల్ అభివృద్ధిపై శ్రద్ధ

- భద్రకాళి, వెయ్యి స్థంబాల ఆలయంలో ప్రత్యేక పూజలు
- హరిత కాకతీయ హెూటల్ లో వివిధ విభాగాల అధికారులతో సమీక్ష
- రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పరిశీలన
- హరిత కాకతీయ హెూటల్ లో మీడియా ప్రతినిధులతో సమావేశం



**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

హైదరాబాద్ తర్వాత అతి పెద్ద రెం డో నగరమైన వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి అన్నారు. శనివారం నగరం లో వివిధ కార్యక్ర మాల్లో పాల్గొనడానికి మంత్రి వందేభారత్ రైలు లో హైదరాబాద్ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకొని ఆధునీ కరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం భద్రకాళి,వేయిస్తంభాల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి అమ్మ వారి శేష వస్త్రాన్ని ,ప్రసాదాన్ని అందజేశారు. వేయి స్తంభాల ఆలయ ఆవరణ లో గల కళ్యాణ మండపం పనుల పురోగతిని ఆర్కియాలజీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**– గౌరవ వందనం స్వీకరణ**

హరిత కాకతీయ హెూటల్ కు చేరుకొని పోలీసు వారి గౌరవ వందనాన్ని స్వీకరించి కాన్ఫరెన్స్ హాల్ లో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ,జీ డబ్ల్యూ ఎం సి ,ఆర్కియాలజీ,స్మార్ట్ సిటీ తదితర అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని.. సమర్థవ ంతం గా చేపట్టుటకు తగు సూచనలు కిషన్ రెడ్డి చేశారు. హన్మకొండ జిల్లా పరిధిలోని అయోధ్యపురం లో గల రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ (ఆర్ ఎం యు) ను మంత్రి క్షేత్ర స్థాయిలో సందర్శించారు. అనంతరం హరిత కాకతీయ హెూటల్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి పాల్గొని కేంద్ర ప్రభుత్వం నగరం లో చేపట్టిన చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి పనులను గురించి తెలియజేశారు. "వరంగల్ నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో కేంద్రప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలను సమీక్షించేందుకు ఇక్కడికి వచ్చాను. దేశవ్యాప్తంగా కేంద్రం అభివృద్ధి చేస్తున్న 40 రైల్వే స్టేషన్లలో మొదటగా వరంగల్ రైల్వే స్టేషన్ పూర్తయింది. అభివృద్ధి పనులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చించి, అనేక విషయాలు తెసుకున్నాను. అమృత్, హృదయ్, హెరిటేజ్ సిటీ పథకాల కింద జరుగుతున్న పనులను సమీక్షించాను. 7 మెగా టెక్స్ టైల్ పార్కుల్లో ఒకటైన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనుల గురించి కూడా సమీక్షించాను. ఇప్పటికే భూసేకరణ పనులు దాదాపు పూర్తయ్యాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి రూ.30 కోట్లు అందజేశాం. మరో రూ.30 కోట్లు త్వరలోనే కేటాయిస్తాం. మొత్తం రూ.200 కోట్లతో కేంద్ర ప్రభుత్వం ఈ మెగా టెక్స్ టైల్ పార్కు నిర్మాణం చేపట్టనున్నాం. ఈ పార్కు ద్వారా రూ.1,700 కోట్ల పెట్టుబడులు వస్తాయి. 12,500 మందికి ఉపాధి కలుగుతుంది." అని చెప్పారు.

**– 1,100 కోట్ల మేర పెట్టుబడి**

"ఎవర్ టాప్ టెక్స్ అనే కొరియా కంపెనీ రూ.1100 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనుంది. 11 వేల మందికి ఉపాధి కల్పిస్తామని ఒప్పందం చేసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఆహ్వానించి పార్కు భూమిపూజ చేయించాలనే ఉద్దేశంతో ఉన్నాం. వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు విషయంలో 696 ఎకరాల భూమి ఎయిర్ పోర్టు అధికారుల వద్ద ఉంది. ఇప్పటికే ఈ ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి క్లియరెన్స్ వచ్చింది. 2021లో నాటి పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వరంగల్ వచ్చి, నాటి సీఎం కేసీఆర్ కు మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి ముందుకు రావాలని లేఖ ద్వారా కోరారు. ఇదే విషయంలో సహకరించాలని 2022 జూలై, 2023 ఫిబ్రవరిలో నేను స్వయంగా కేసీఆర్ గారికి లేఖ రాశాను. అయితే ఎలాంటి స్పందన రాలేదు. ఇప్పుడు 280 ఎకరాల భూమి సేకరించేందుకు ముందుకు వచ్చింది. భూసేకరణ త్వరగా ఎయిర్ పోర్టు అథారిటీకి అందజేస్తే త్వరగా నిర్మాణం ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. " అని తెలిపారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శుభలేఖ సుధాకర్

### – డిసెంబర్ 15న ఎస్పీ బీ విగ్రహావిష్కరణకు ఆహ్వానం



**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని సినీ నటుడు శుభలేఖ సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి, ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం అందించారు. డిసెంబర్ 15న రవీంద్రభారతి ఆవరణలో జరగనున్న ఈ కార్యక్ర మం సంగీత ప్రేమికుల కు, సినీ రంగానికి, ఎస్పీబీ

మిగతా 3వ పేజీలో..

## ప్రపంచ దేశాలతో పోటీపడుతున్నాం



**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ రాబోయే దశాబ్దాల్లో విద్యుత్ అవసరాలు, పరిశ్రమల పెరుగుదల, గ్లోబల్ పోటీ సామర్థ్యంపై సమగ్ర ప్రణాళికతో రాష్ట్రం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగంలో మెరుగుదల స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడే రాష్ట్రంగా తెలంగాణను తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం వ్యూహాత్మక చర్యలు చేపడుతోందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీపై జరుగుతున్న చర్చల ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు. పారిస్ అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కనీసం 50 శాతం విద్యుత్ ఉత్పత్తి గ్రీన్ ఎనర్జీ నుంచే రావాలనే లక్ష్యాన్ని పేర్కొ న్నారు. కార్బన్ ఉద్గారాలను తగ్గిం చడం, పర్యావరణ హిత శక్తులను ప్రోత్సహించడం, భవిష్యత్ తరాల కోసం సుస్థిర శక్తి వ్యవస్థలను ఏర్పాటు చేయడం ప్రభుత్వ విధా నంలో ముఖ్య అంశాలన్నట్లు భట్టి పేర్కొన్నారు. తెలంగాణ కూడా ఈ దిశలో వేగంగా అడుగులు వేస్తోందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధమయ్యాయని భట్టి విక్రమార్క తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధించాలనే లక్ష్యంతో తెలంగాణ ముందుకు పోతోందని,

మిగతా 3వ పేజీలో..

## బీఆర్ఎస్ 'దీక్షా దివస్'పై మంత్రి సీతక్క ఫైర్




**వేద న్యూస్, హైదరాబాద్:**

బీఆర్ఎస్ చేపట్టిన "దీక్షా దివస్" కార్యక్ర మంపై తెలంగాణ మంత్రి సీతక్క తీవ్రంగా విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు కేవలం ఒకరోజే దీక్ష నిర్వహించిన బీఆర్ఎస్, ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత పది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించడం నాటకమేనని ఆమె విమర్శించారు. బీఆర్ఎస్ తమ పదేళ్ల పాలనలో ప్రజలకు ఏ అభివృద్ధి చేసిందో దీక్షా దివస్‌లో చెప్పాలని సీతక్క సవాల్ విసిరారు. అదే సమయంలో, రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరించేందుకు తాము పది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటిని అడ్డుకో వడానికే బీఆర్ఎస్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆమె ఆరోపించారు. సీతక్క మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడిన తర్వాత వందల రెట్లు లబ్ధి పొందింది కేసీఆర్ కుటుంబమే అని ఆరోపించారు. భారీ స్థాయిలో ఆస్తులు, నిధులు మాత్రమే బీఆర్ఎస్ దగ్గర మిగిలి ఉన్నాయని, ప్రజలతో సంబంధం లేకుండా బయటకే రానిదే ఆ పార్టీ నిష్టగా మారిందని ఆమె మండిపడ్డారు. బీఆర్ఎస్ చేస్తున్న దీక్షా దివస్ కార్యక్రమాలు కేవలం భావోద్వేగాలకు ఆసరాగా చేసే నాటకాలేనని, తెలంగాణ ప్రజలు ఈ డ్రామాలకు గురి కాబోరని సీతక్క స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి చర్యలను ప్రజలు స్వయంగా గమనిస్తున్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## గ్లోబల్ సమ్మిట్ భూముల అమ్మకం కోసం ప్లాన్..!

- సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు సంచలన ఆరోపణలు
- ఉద్యమంలో సిద్దిపేట పాత్ర కీలకమని హరీశ్‌రావు వ్యాఖ్య
- కృష్ణా నీటిపంపక వివాదంపై సీఎం, మంత్రులు స్పందించలేదని అసంతృప్తి

**వేద న్యూస్, సిద్దిపేట :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రమైన ఆరోపణలు చేశారు. గ్లోబల్ సమ్మిట్ పేరుతో భూములను అమ్ముకునే ందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేస్తోందని ఆయన విమర్శించారు. సిద్దిపే టలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు, నవంబర్ 29 తెలంగాణ ఉద్యమానికి మలుపు తిప్పిన చారిత్రక రోజు అని, ఇది రాష్ట్ర చరిత్రలో చెరగని ముద్ర వేసిందని గుర్తుచేశారు. సిద్దిపేట ఉద్యమానికి కేంద్రబింధువై, ఉద్యోగుల గర్జనతో తెలంగాణ ఉద్యమం మళ్లీ ఉధృతమైందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో కేసీఆర్ పోరాటం అత్యంత కీలకమైందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కేసీఆర్ పోరాటం గురించి చేసిన వ్యాఖ్యలు మూర?త్వం తప్ప మరొకటి కాదని ఆయన మండిపడ్డారు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన కేసీఆర్ ఆమరణ దీక్ష ఫలితమని, ఉద్యమానికి ఎవరెంత సహకరించారో చరిత్ర సాక్షమని హరీశ్‌రావు అన్నారు. మిలియన్ మార్చ్ సమయంలో ప్రజలు పోరాటం చేస్తుంటే, కాంగ్రెస్ మాత్రం 'మిలియన్‌ల డబ్బు' ఢిల్లీకి పంపడమే చేసిన పని అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల నిధులు, నీళ్లు, స్వాభిమానాన్ని కాపాడింది కేసీఆర్ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. కృష్ణా నీటి పంపక సమస్యపై గత మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్ ట్రైబ్యునల్ ముందు వాదిస్తుంటే, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలోని మూడు కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభు



త్వానిదని గుర్తుచేశారు. ఉద్యమ ద్రోహులుగా నిలి చిన నాయకుల వెంట నడుస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణ భావజాలానికి వ్యతిరేకంగా వెళ్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగం వికసించి, పచ్చని మాగాణిగా మారిందని ఆయన అన్నా రు. దీక్షా దివస్ సంద

మిగతా 3వ పేజీలో..

వేద న్యూస్

ఆదివారం, నవంబర్ 30, 2025

# చలో హైదరాబాద్ ను విజయవంతం చేద్దాం

**– బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్**




**వేద న్యూస్ ఆసిఫాబాద్ ప్రతినిధి:**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించడాన్నీ నిరసిస్తూ ఆదివారం తలపెట్టిన బీసీల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిసి జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాడానికి ఈ పార్లమెంటు సమావేశాల్లో నే బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 30 న హైదరాబాద్ లోని ధర్నా చౌక్, వద్ద నిర్వహించే "బీసీల రాజకీయ యుద్ధభేరి" కార్యక్రమానికి బీసీ జేఏసీ జిల్లా నేతలు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నియోజకవర్గ మండల బాధ్యులు, విద్యార్థి యువజన, ఉపాధ్యాయ, ఉద్యోగ, మహిళ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్, నాయకులు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తాను



**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం :**

ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో స్థానిక ఎలక్షన్ సందర్భంగా వర్షకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పొనకంటి చిన్న వేంకట్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వర్షకొండ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో తిరుగుతూ ప్రజల బాగోగులు తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారనికి కృషి చేస్తానని తెలియజేసారు. ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తానని వెంకట్, పేర్కొన్నారు. పెన్షన్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు అందేలా పోరాడుతానని చెప్పారు. వర్షకొండ గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ద్యేయంతో సర్పంచ్ పదవికికి పోటి చేస్తున్న అని తెలిపారు. గ్రామ అభివృద్ధి సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం ఇవే తన ప్రాధాన్యతలు అని పేర్కొన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఉంచుతానని, గ్రామ ప్రజలను ఆశీర్వాదం కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

**– పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్**

**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**




ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, ఏ అనుమానాస్పద పరిస్థితులైనా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ.పెంట శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ కార్యకలాపాల క్యాలెండర్ ను అనుసరించి జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, డి ఎల్ ఎస్ ఏ . పి.లక్ష్మణాచారి సమన్వయంతో శనివారం సిరిసిల్ల పట్టణంలోని మహర్షి ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పిల్లలపై లైంగిక నేరాల నివారణ, పోక్సో చట్టం కింద ఉన్న కఠిన శిక్షలు, బాధిత పిల్లల హక్కులు ఫిర్యాదు బాధ్యత వంటి అంశాలను వివరించారు. పిల్లలపై ఏ విధమైన వేధింపులనైనా సహించకుండా చట్టపరంగా చర్యలు తీసుకునేలా ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బూర శ్వేత, లోక్ అదాలత్ సభ్యులు ఆడెపు వేణు,గుర్రం ఆంజనేయులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ .జ్యోతి, ప్యానెల్ అడ్వకేట్ .అరుణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి సర్పంచ్ బరిలో నరేష్ నాయక్

**వేద న్యూస్, టేక్మాల్:**




మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో షాబాద్ లంబాడి గ్రామ పంచాయతీ నుండి మొట్ట మొదటి సారి బీఆర్ఎస్ పార్టీ తరుపున రామావత్ నరేష్ సర్పంచ్ కు నామినేషన్ వేయడం జరిగింది. అభ్యర్థి నీ బలపరిచిన యువకుడు రామావత్ సక్య, స్థానిక సర్పంచ్ ,వార్డు మెంబర్ ఎన్నికలలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వారు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతి లు నిర్వీర్యం చేసి ఇన్ని రోజులుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల గ్రామపంచాయతీకి కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు రాక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ఈరోజు స్థానిక సంస్థ ఎన్నికలలో పోటీ చేయాలని చూస్తుంది అని వారు ఎద్దేవా చేశారు.కనుక ప్రజలు ఇది గమనించి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. కార్యకర్తలు జై కిషన్, తుకారాం, కిషన్, గోపాల్, నరేష్, శ్రీను, మోహన్, ఆర్, రాజు,ఎల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేయూ అందే శ్రీ యాదిలో




**వేద న్యూస్ కేయూ క్యాంపస్:**

కాకతీయ విశ్వవిద్యాలయం సెనేట్ హాల్లో శనివారం నాడు కేయూ విశ్రాంతాచార్యులు, మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు ఆచార్య అజ్మీరా సీతారం నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాహిత్య సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందె శ్రీ యాదిలో నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు, బోధన, బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, అతిథులను ఉద్దేశించి కేయూ ఉప కులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆత్మను మేల్కొలిపిన వ్యక్తి అందె శ్రీ అని కేయూ విసి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. అందె శ్రీ మాట, పాట తెలంగాణ ప్రకృతికి అత్యంత దగ్గరగా ఉంటాయన్నారు. తన కవిత్వం, రచనలు ఎల్లప్పుడూ సజీవంగా నిలిచి పోతాయని ప్రశంసించారు. ఆయన గీతాలు ప్రజలను ప్రేరణతో నింపాయని పేర్కొన్నారు. ప్రయోగశాలల్లో ప్రయోగాలు ఎంత ముఖ్యమో, పొలంలో విత్తనం అంతే ముఖ్యమని ఉదాహరించి పుస్తకాలు చదవడంతో పాటు పల్లె ముఖాలు కూడా చదవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రత్యేకమైన వ్యక్తిత్వం కలిగిన అందెశ్రీ రచనలు సమకాలీన మానవ సంక్షోభాలకు అద్దం పట్టాయన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన గీతాలు ప్రజల్లో చైతన్యం రగిలించాయని గుర్తుచేశారు. ఇది బొమ్మెర పోతన, కాళోజి, నేరెళ్ల వేణుమాధవ్ వంటి మహనీయులను స్మరించుకునే గొప్పనేల అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే. వెంకటనారాయణ, ఆచార్య బి. సురేష్ లాల్, డా. వి.ఎస్. రెడ్డి, డా. ఎం. లింగయ్య, డా. చిర్రా రాజు, డా. చారి, డా. ముచ్చెర్ల పృథ్వీ రాజు, పొట్లపల్లి శ్రీనివాస్, జయరాజ్‌తో పాటు అందె శ్రీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సభ ప్రారంభంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఒక నిమిషం మౌనం పాటిస్తూ నివాళులు అర్పించారు.

# ర్యాలీ, డీజే నిషేధం

**వేద న్యూస్, రుద్రూర్ :**



గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎటువంటి ర్యాలీలు, డిజేలు నిర్వహించ రాదని పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై పి.సాయన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీ నిర్వహించాలనుకుంటే సంబంధిత ఎన్నికల రిటర్నిగ్ అధికారి, పోలీసుల అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా ర్యాలీలు నిర్వహిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే మొదటి సారి 10,000 రూపాయలు, రెండవసారి 15,000 రూపాయలు జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందన్నారు.

# పీడీఎస్ యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వంశీ, తిరుపతి

**వేద న్యూస్, ఆసిఫాబాద్ ప్రతినిధి:**




పిడిఎస్ యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా జాడి వంశీ, జగజం పుల తిరుపతి లు ఏకగ్రీ వంగా ఎన్నిక య్యారు. జిల్లా కేంద్రంలో నిర్వహిం చిన పిడిఎస్ యు జిల్లా 20వ మహాసభలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులతో రాష్ట్ర అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా అయూబ్ ఖాన్, సహాయ కార్యదర్శిగా నితిన్, కోశాధికారిగా రమేష్, కమిటీ సభ్యులుగా సమీర్, తరుణ్, దీపక్ నాయక్, మల్లేష్, రోహిత్, వసంత్ లతోపాటు మొత్తం 13 మందితో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు.

# సర్పంచ్ గా నామినేషన్ వేసిన ఇందూరు సునీత

**వేద న్యూస్, రుద్రూర్:**



సర్పంచ్ ఎన్నికలలో భాగంగా రుద్రూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్ సతీమణి ఇందూరు సునీత శనివారం రోజున నామినేషన్ వేశారు. గతంలో ఇందూరు చంద్ర శేఖర్ కాంగ్రెస్ పార్టీ నుండి 10 సంవత్స రాలు సర్పంచ్ గా పదవి కొనసాగించారు. గ్రామా న్ని అభివృద్ధి బాటలో నిలిపారు. ఇప్పుడు ఆయన సతీమణి సర్పంచ్ పదవి కొరకు నామినేషన్ వేశారు.

# నామినేషన్ వేసిన మాజీ సర్పంచ్

**వేద న్యూస్,చందుర్తి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శనివారం మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్, నామినేషన్ వేసారు.ఈ సందర్బంగా రమేష్ మాటాడుతూ,అతి పిన్న వయసు లోనే అడవి బాట పట్టి ప్రజల హక్కుల కోసం పోరాడడని తెలిపాడు . కొన్ని సంవత్సరల క్రితం జనజీవన ప్రవంతిలో కలిసి 2006 లో భారీ మెజారిటీ తో సర్పంచ్ గా కిష్టంపేట కు పలు సేవాలు అందించనన్నారు. పుట్టిన గ్రామాన్ని మరింత అభి వృద్ధి చేయాలనే ఆలోచనతో,గ్రామ ప్రజలకు న్యాయం చేస్తానని సర్పంచ్ బరిలో దిగానన్నారు. అడవి బాట పట్టి ఎన్నో పోరాటాలు చేసి ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పనిచేయడానికి ప్రజా క్షేత్రంలో కి అడుగు పెట్టానన్నారు.గ్రామాభివృద్ధి ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన అనే లక్ష్యాలతో ముందుకు వస్తున్న నన్ను అభ్యున్నతి కోసం ప్రతి ఓటు ఆయుధంగా ఇవ్వాలని కోరాడు.రమేష్, విజయం సాధించాలని, కిష్టంపేట గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మనస్ఫూర్తిగా ఆశీస్సులు అందించాలని పలువురు కోరుతున్నారు.

# అమ్యునిషన్ డంప్ లో భద్రత ప్రమాణాలు పాటించాలి

**– ఎస్పీ నీతికా పంత్**

**వేద న్యూస్, ఆసిఫాబాద్ ప్రతినిధి:**



అమ్యునిషన్ డంప్ లో భద్రత ప్రమాణాలు పాటించాలని ఎస్పీ నీతికా పంత్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఏఆర్‌హెడ్ క్వాటర్స్ లోని పలు విభాగాలను పరిశీలించి అధికారుల ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెల్ ఆఫ్ ఆర్మ్స్ లోని ఆయుధాల రికార్డులను నిరంతరం అప్డేట్ చేయాలని డ్యామేజ్ అయిన పరికరాల ను రిపేర్ చేయాలని సూచించారు. సిబ్బంది హాజరు, శిక్షణ, విధుల రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అంజన్న, ఆర్ ఎస్ఐ లవన్ తదితరులు ఉన్నారు.

# వరంగల్ అభివృద్ధిపై శ్రద్ధ

**– కోట భూములు అన్యాక్రాంతం**

"కాజీపేటలోని రైల్ మానుఫ్యాక్చరింగ్ యూనిట్ త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని ఎప్పటికప్పుడు రైల్వే అధికారులను ఆదేశిస్తున్నాను. వచ్చే ఏడాది పనులు పూర్తి అవుతాయని భావిస్తున్నాను. వేయిస్తంభాల ఆలయ మంటపాన్ని పూర్తి స్థాయిలో పునర్నిర్మాణం చేశాం. వరంగల్ కోటకు సంబంధించిన భూమి అన్యాక్రాంతం అవుతోంది. అక్రమ కట్టడాల గురించి జిల్లా కలెక్టర్ కు ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లేఖలు రాస్తున్నా కూడా ఎలాంటి ఫలితం లేకుండా పోతోంది. దీనిపై సీఎం, సీఎస్ కు లేఖ రాస్తాను. అమృత్ పథకం ద్వారా వరంగల్ నగరాభివృద్ధికి విడుదల చేసిన నిధులను వినియోగించుకుని పనులు పూర్తి చేయాలని ఆదేశించాను. అర్బన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కింద రూ.412 కోట్లు, హృదయ్ పథకం కింద ఘన్ పూర్ దేవాలయం, పద్మాక్షి దేవాలయం, కాజీపేట దర్గా, పురాతన కట్టడాల అభివృద్ధి పనుల కోసం విడుదల చేసిన నిధులను వాడుకోవాలని సూచించాను. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు కేటాయించింది. " అని వెల్లడించారు.

**– పత్తి రైతులు ఆందోళన చెందొద్దు**

"పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సీసీఐ అధికారులను ఆదేశించాను. 2024–25లో 41 లక్షల బేళ్ల పత్తిని తెలంగాణలో కేంద్రం కొనుగోలు చేసింది. గతేడాది 110 కొనుగోలు కేంద్రాలు ఉండగా, ఇప్పుడు 123 కేంద్రాలకు పెంచి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నాం. తేమ సమస్య కూడా పరిష్కారమైంది. రైతులు తీసుకొస్తున్న పత్తిలో తేమ శాతం సగటున 8 నుంచి 9 శాతం ఉంటోంది. సీసీఐ 12 శాతం వరకు తేమ ఉన్నా కూడా తీసుకునేందుకు సుముఖత వ్యక్తం చేసింది. పత్తి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దళారుల మాటలను విని మోస పోవద్దని రైతులను కోరుతున్నాను. 2014 వరకు ఇప్పటివరకు కేంద్రం సుమారు రూ.60 వేల కోట్ల ఎమ్మెస్పీ చెల్లించి కొనుగోళ్లు చేపట్టింది. రేషన్ సన్న బియ్యం పంపిణీలో ఎక్కువ భాగం కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయి. రూ.1.20 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఖర్చు చేసింది. వరంగల్–మంచిర్యాల 4 లేన్ల హైవే, కరీంనగర్–వరంగల్ హైవే పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ రోడ్ల నిర్మాణానికి రూ.2400 కోట్లు ఖర్చు పెడుతున్నాం.వరంగల్ రింగ్ రోడ్డు పనులపై కూడా సమీక్ష చేపట్టాను. ఇప్పటికే 50 శాతం నిర్మాణం పూర్తయింది. మిగిలిన నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రచించాలని అధికారులకు సూచించాను. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది." అని పేర్కొన్నారు.

" వరంగల్ నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో కేంద్రప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలను సమీక్షించేందుకు ఇక్కడికి వచ్చాను. దేశవ్యాప్తంగా కేంద్రం అభివృద్ధి చేస్తున్న 40 రైల్వే స్టేషన్లలో మొదటగా వరంగల్ రైల్వే స్టేషన్ పూర్తయింది. అభివృద్ధి పనులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చించి, అనేక విషయాలు తెసుకున్నాను. " అని వెల్లడించారు . అ మృత్, హృదయ్, హెరిటేజ్ సిటీ పథకాల కింద జరుగుతున్న పనులను సమీక్షించారు. కార్యక్రమం లో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్ లు గుజ్జుల వసంత, చాడ స్వాతి, రావుల కోమల కిషన్ డి ఆర్ ఓ విజయలక్ష్మి, కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ ,మాజీ ఎంపీ సీతారాం నాయక్ , మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ,కొండేటి శ్రీధర్, ధర్మారావు, వన్నాల శ్రీరాములు ఆర్కియాలజీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ భూముల అమ్మకం కోసం ప్లాన్..!

ర్భంగా సిద్దిపేటలో పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సిద్దిపేట రూరల్ పోలీస్‌స్టేషన్ చౌరస్తా నుంచి పొన్నాల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఉద్యమ స్ఫూర్తిని ప్రదర్శించారు. అనంతరం జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల మరణించిన ఉద్యమకారుడు అందెశ్రీకి హరీశ్‌రావు సహా పలు నేతలు నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ఉద్యమ చరిత్రను ప్రతిబింబించే పైలాన్‌ను తిరిగి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలతో పోటీపడుతున్నాం

హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. జీ ఎస్ డీపీ పెరుగుదల కోసం పరిశ్రమల విస్తరణ, నూతన శక్తి వనరుల వినియోగం, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడం కీలకమని ఆయన పేర్కొన్నారు. దీనికోసం ప్రత్యేక రోడ్‌మ్యాప్‌పై కూడా అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. విద్యుత్ రంగంలో గత ఏడాదుల గణాంకాలను వెల్లడిస్తూ భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. "2014%–%2018 మధ్య 14.2 శాతం గ్రోత్ నమోదు కాగా, కోవిడ్ కాలంలో 2020%–%2021లో ఈ వృద్ధి 5.44 శాతానికి పడిపోయింది. 2024%–%2025లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగం మళ్లీ 10 శాతం గ్రోత్ సాధించింది" అని ఆయన వివరించారు. విద్యుత్ డిమాండ్–సప్లై మధ్య ఖాళీలను పూరించేందుకు, పౌరులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి పయనంలో విద్యుత్ రంగం కీలక పాత్ర పోషించనున్నదని భట్టి విక్రమార్క విశ్వాసం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శుభలేఖ సుధాకర్

అభిమానులకు ప్రత్యేకంగా నిలవనుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విగ్రహ ఏర్పాటుకు ఇచ్చిన అనుమతిపై శుభలేఖ సుధాకర్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబం తరఫున మాట్లాడిన శుభలేఖ సుధాకర్, రవీంద్రభారతి వంటి కీలక సాంస్కృతిక కేంద్రంలో విగ్రహావిష్కరణకు అనుమతి ఇవ్వడం ఎంతో గౌరవకరమని తెలిపారు. ఎస్పీబీ గారి సంగీత సేవలు దేశవ్యాప్తంగా అమోఘమైన గుర్తింపునందించాయని, ఈ విగ్రహం ఆయన కళా వారసత్వాన్ని తరతరాలకు గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కళాకారులకు, సాంస్కృతిక రంగానికి చూపుతున్న గౌరవాన్ని ఆయన అభినందించారు. ముఖ్యంగా ఎస్పీబీ అభిమానులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్పీబీపై తన అభిమానాన్ని, గౌరవాన్ని వ్యక్తం చేశారు. సంగీత ప్రపంచంలో ఎస్పీబీ చేసిన సేవలు అపారమని, ఆయన కంఠస్వరాన్ని భారతీయ సాంస్కృతిక సంపత్తిగా పేర్కొన్నారు. కళాకారులను ప్రోత్సహించడం ప్రభుత్వం యొక్క ప్రధాన విధానమని, రాష్ట్రంలోని కళాకారులకు మరియు సాంస్కృతిక సంస్థలకు ఇంకా విస్తృత అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాబోయే విగ్రహావిష్కరణలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ భేటీ సమయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ప్రభుత్వ కళా, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగస్వామ్యం పెంచడం, ప్రముఖ కళాకారుల సేవలను గుర్తించడం, వారికి గౌరవప్రద స్థానాన్ని ఇవ్వడం వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. రవీంద్రభారతి ఆవరణలో జరిగే ఎస్పీబీ విగ్రహావిష్కరణ రాష్ట్ర సాంస్కృతిక క్యాలెండర్‌లో ఒక ప్రముఖ ఘట్టంగా నిలుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# పట్టణాభివృద్ధికి వేగవంతమైన అడుగులు

## – గుంతల రోడ్డుకు మోక్షం, ప్రజల్లో హర్షం



**వేద న్యూస్,వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ??వేములవాడ పుణ్యక్షేత్రం పట్టణాభివృద్ధి పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా పట్టణ ప్రజలను, భక్తులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న గుంతల రోడ్ల సమస్యకు అధికారులు మోక్షం చూపుతున్నారు.వర్షాకాలంలో అడుగడుగునా నీరు నిలిచి, ప్రయాణం నరకప్రాయంగా మారిన పరిస్థితుల నుండి ఉపశమనం లభించనుండటంతో పట్టణ వాసులు, వాహనదారులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతమైన కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి బస్టాండ్ వరకు సుమారు 600 మీటర్ల మేర బీటీ రోడ్డు మరమ్మతు మరియు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.గత కొద్ది రోజులుగా ఈ రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, బస్సులు తరచూ ఇబ్బందులకు గురయ్యాయి.బీటీ రోడ్డు నిర్మాణ పనులు మొదలవడంతో, రోడ్డు సౌకర్యంగా మారుతుందని, వర్షాలు వచ్చినప్పుడు బురద, నీటి నిల్వ సమస్యలు ఉండవని పట్టణ ప్రజలు, వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు.ఇది పట్టణ సుందరీకరణకు, సౌకర్యవంతమైన రవాణాకు దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.?ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే, పట్టణంలోని ప్రధాన రవాణా మార్గాలలో ఒకటి మెరుగుపడి, వేములవాడ ఆలయానికి వచ్చే భక్తులకు మరియు నిత్యం ప్రయాణించే స్థానికులకు సురక్షితమైన, సులభమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుంది.మిగిలిన ప్రాంతాల్లో కూడా ఇదే తరహాలో అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# జీపీ ఎన్నికల ఫేజ్ - 1 నామినేషన్లకు నేడే ఆఖరు

## – ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జిల్లాలో ఫేజ్ - 1 నామినేషన్ల దాఖలుకు నేడు శనివారం సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి ఫేజ్ లో రుద్రంగి మండలంలో 10 సర్పంచ్, 86 వార్డు సభ్యులు, వేములవాడ అర్బన్ మండలంలో 11 సర్పంచ్, 104 వార్డు సభ్యులు, వేములవాడ రూరల్ మండలంలో 17 సర్పంచ్, 146 వార్డు సభ్యులు, కోనరావుపేట మండలంలో 28 సర్పంచ్, 238 వార్డు సభ్యులు, చందుర్తి మండలంలో 19 సర్పంచ్, 174 వార్డు సభ్యులు స్థానాలకు వచ్చే నెల డిసెంబర్ 11 వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆయా మండలాల్లోని అర్హులైన అభ్యర్థులు నామినేషన్లు ఈ రోజు 05.00 గంటల వరకు దాఖలు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆయా ఆర్ఓ కేంద్రాల్లో అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామినేషన్లు వేసే అభ్యర్థులకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

# కానిస్టేబుల్ అభిలాష్ అంతక్రియల్లో పాల్గొన్న అధికారులు

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**



17వ బెటాలియన్ లో విధులు నిర్వహిస్తున్న 2013వ బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ మంచకట్ల అభిలాష్ ( పి సి -473) దురదృష్టవశాత్తు మరణించారు. దురదృష్టకర పరిస్థితుల్లో మృతిచెందిన ఘటనపై బెటాలియన్ పోలీస్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తోంది. ఈ వార్తతో మొత్తం 17వ బెటాలియన్ శోకసంద్రంలో మునిగిపోయింది. అధికారులు, సిబ్బంది, అభిలాష్ కి నివాళులు అర్పించారు. రెండు నిమిషాల మౌనాన్ని పాటిం చారు. అనంతరం బెటాలియన్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్ అంత్యక్రియల్లో పాల్గొని అభిలాష్ బౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధి,కారులు సిబ్బంది నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్ మట్లాడుతూ అభిలాష్. విధి నిర్వహణలో నిబద్ధతతో, క్రమశిక్షణతో పని చేసిన సిబ్బందిలో ఒకరిగా నిలిచారని విధి నిర్వహణలో ఎప్పుడూ ముందు ఉండేవాడని ఆయన మరణం పోలీస్ శాఖకు తీరని లోటు అని పేర్కొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా రవి కుమార్ ఎన్నిక



**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా :**

జిల్లాలోని సిపిఐ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం, స్థానిక ప్రజా సమస్యలపై పోరాటాలను విస్తరించడం, పార్టీ నిర్మాణాన్ని శక్తివంతం చేయడం లక్ష్యంగా సిపిఐ జిల్లా విస్తృత సాయి సమావేశం గిరిజన భవనంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామే శ్వర రావు హాజరై ప్రసంగించారు. పార్టీ ప్రజా ఉద్యమాలు, గ్రామస్థాయి సంఘటనలు, ప్రభుత్వ వైఫల్యాలపై జరగాల్సిన పోరాటాలు, సభ్యుల బాధ్యతలపై ఆయన కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమితి ఎన్నికలు నిర్వహించబడ్డాయి. మొత్తం 33 మంది సభ్యులతో జిల్లా సమితిని ఏర్పాటు చేసి, వారిలో 11 మందిని జిల్లా కార్య వర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో బి. రవి కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక కావడం సందర్భంగా సమావేశంలో అభినందనలు వెల్లువెత్తాయి. పార్టీ భవిష్యత్ కార్యా చరణ ప్రణాళికపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రైతు సమస్యలు, గిరిజన హక్కులు, నిరుద్యోగం, ధరల సమస్య, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలలో లోపాలపై ప్రజా పోరా టాలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామ, మం డల, జిల్లా స్థాయిల్లో పార్టీ విస్తరణకు ప్రత్యేక కార్యక్రమాలు సిద్ధం చేయాలని సమితి తీర్మా నించింది. ఈ సమావేశంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విజయవంతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**వేద న్యూస్, కాసిపేట:**



మంచిర్యాల జిల్లా పరిధిలో టి డబ్ల్యూ టి యు సభ్యత్వ నమోదు కార్య క్రమం శనివారం శుభం గా కొనసాగింది. టీఎస్ టిడబ్ల్యూటియు ఆదేశాలను అనుసరించి, కాసిపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల్లో 100 శాతం సభ్యత్వ నమోదు పూర్త య్యింది. బెల్లంపల్లిలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ప్రధా నోపాధ్యాయులు ఏ. నరసింహ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించగా, పాఠశాల స్టాఫ్ మొత్తం 100 శాతం సభ్యత్వం పూర్తి చేశారు.అలాగే కుష్నపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి. లచ్చన్న, చిత్తాపూర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి. లక్ష్మయ్య ఆధ్వర్యంలో 100 శాతం సభ్యత్వ నమోదు విజయవంతంగా చేపట్టారు. టిడబ్ల్యూటియు నాయకులు మాట్లాడుతూ, శిక్షణా రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల హక్కుల సాధన, సంక్షేమ కార్యక్ర?మాల కోసం సభ్యత్వ నమోదు కీలకమని తెలిపారు. అదేవిధంగా జిల్లా లో ఉన్న అన్ని పాఠశాలల్లోనూ 100 శాతం సభ్యత్వ లక్ష్యాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూటియు కాసిపేట మండల అధ్యక్షులు పెద్ది సత్తయ్య, మంచిర్యాల జిల్లా నాయకులు ఎదుల భీరమయ్య, ఎలది మొండయ్య, బద్ది శ్రీనివాస్ పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

వేద న్యూస్

ఆదివారం, నవంబర్ 30, 2025

# ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన డివిజనల్ పంచాయతీ అధికారి

**వేద న్యూస్,కాసిపేట:**

గ్రామ పంచాయతి ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు పంచాయతీల్లో ఎన్నికల ఏర్పాట్లను బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కాసిపేట మండలంలోని ముత్యం పల్లి కాసిపేట గ్రామ పంచాయతీలలో స్టేజ్ - 1 ఆర్ఓ నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు, రికార్డులు, కేంద్రాల సిద్ధతను సమీక్షించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించాల్సిందిగా అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు.తదుపరి గ్రామపంచాయతి ఎన్నికల మొత్తం ప్రక్రియ, ఓటర్ల సౌకర్యాలు, కేంద్రాల పరిస్థితి, అవసరమైన ఎన్నికల సామగ్రి, భద్రత అంశాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి మార్గదర్శకాలు అందించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎంపీ ఓ ఎస్.కె సఫ్దర్ అలీ,గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని



**వేద న్యూస్, హనుమకొండ :**

సీఎం సహాయ నిధి కింద ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఉపశమనంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయంలో భాగంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500 చెక్కులను అందజేశారు. చికిత్స ఖర్చులు, అత్యవసర ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఆర్థిక భారాలు వంటి కారణాలతో దరఖాస్తు చేసిన వారికి ప్రభుత్వం ఈ సహాయాన్ని మంజూరు చేసిందని. లబ్ధిదారుల ప్రతి ఫైల్‌ను వ్యక్తిగతంగా పరిశీలించి, త్వరితగతిన మంజూరు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలకు ఏ కష్టమొచ్చినా ప్రభుత్వం అండగా నిలబడటమే ముఖ్యమని చెప్పారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, గృహ భద్రత వంటి అంశాల్లో చిన్న సహాయం కూడా పెద్ద మార్పు తీసుకురాగలదని అన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపుతున్నామని, అవసరమైన వారందరికీ ఈ నిధి సకాలంలో చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**వేద న్యూస్, హైదరాబాద్ :**

నగర శాంతిభద్రతలను భంగం చేస్తున్న అసాంఘిక గ్యాంగులపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ కఠినమైన చర్యలు తీసుకున్నారు. సౌత్, సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్ జోన్‌లలో ఆధిపత్య పోరు, హత్యలు, హత్యాయత్నాలు, ప్రత్యర్థి గ్యాంగులపై దాడులు చేస్తున్న 10 ప్రధాన ముఠాలకు చెందిన 86 మందిని కమిషనర్ బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 126 కింద బైండోవర్ చేశారు. సజ్జనర్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ (ఎగ్జిక్యూటివ్) హోదాలో ప్రత్యేక విచారణను నిర్వహించారు. టీజీఐసీసీసీ కార్యాలయానికి పిలిపించిన గ్యాంగ్ సభ్యుల నుంచి ఒక సంవత్సరం పాటు ఎటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడమని సెక్యూరిటీ బాండ్లు తీసుకున్నారు. సత్ప్రవర్తనతో ఉంటామని గ్యాంగ్ సభ్యులు కోర్టుకు అఫిడవిట్లు సమర్పించారు. మరల ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే "బాండ్ రద్దు - వెంటనే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు" అని సీపీ సజ్జనర్ స్పష్టం చేశారు. ఈ విచారణలో స్పెషల్ బ్రాంచ్ డీసీపీ కె. అపూర్వారావు, సంబంధిత పోలీస్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. నగర శాంతి వాతావరణాన్ని కాపాడడం కోసం ఈ చర్యలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. నగర భద్రతను కాపాడడంలో హైదరాబాద్ పోలీస్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయం ప్రజల్లో భరోసా కలిగించేలా ఉందని పోలీసులు పేర్కొన్నారు



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- మంత్రి పొంగులేటికి ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత
- త్వరలో సంఘాలతో సమావేశమై పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మంత్రి

**వేద న్యూస్, హైదరాబాద్ :**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూకే.ఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం మంత్రి చాంబర్లో టీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అడ్ హాక్ కమిటీ కన్వీనర్ పి.రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య, ఉపాధ్యక్షులు పి. రాధిక, గుడిగ రఘు, బి.రాజశేఖర్, కార్యదర్శి ఈ చంద్రశేఖర్, హెచ్ యూ జే అధ్యక్షులు బి అరుణ్ కుమార్, నాయకులు అచ్చిన ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిశారు. దాదాపు గంటపాటు జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కొత్త ఆరోగ్య కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండ్లస్థలాల విషయంలో కొత్త విధానం తీసుకురావాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇండ్లస్థలాల సమస్యలతో జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టుతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట పనిచేసే చోట నుంచి ఇంటివరకు రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ వసతిని ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలనీ, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి అటాక్స్ కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అంతకుముందు సమాచార శాఖ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డిఎస్ జగన్ కు సైతం వినతి పత్రాలు అందజేశారు.



# లారీ ఢీకొని పంచాయతీ వర్కర్ మృతి

**నిజామాబాద్ వేద న్యూస్ :**

జిల్లాలోని డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. ధర్మారం గ్రామానికి చెందిన మొగుళ్ల కుంటయ్య (79) గ్రామపంచాయతీ వర్కర్ గా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా స్ట్రీట్ లైట్లు ఆఫ్ చేయడానికి సైకిల్‌పై వస్తుండగా మెంట్రాజ్ పల్లి ఎక్స్‌రోడ్ వద్ద మినీ ఐచర్ డీసీఎం వాహనం వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. వాహనం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు డిచ్‌పల్లి ఎస్సై ఆరిఫ్ తెలిపారు.



# అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తాను

- జైత్ పూర్ సర్పంచ్ అభ్యర్థి కోలే జ్యోతి



**వేద న్యూస్, ఆసిఫాబాద్ ప్రతినిధి:**

స్థానిక సంస్థల ఎన్నికలలో తనను సర్పంచ్ గా గెలిపించి అవకాశం ఇస్తే జైత్ పూర్ గ్రామ పంచాయతీ నీ అభివృద్ధి చేస్తానని జైత్ పూర్ సర్పంచ్ అభ్యర్థి కోలే జ్యోతి అన్నారు. శనివారం తన అనుచరులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ గా తనకి అవకాశం ఇస్తే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయతీ గా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలె పత్రు, కొట సరిత, చౌదరి కవిత, జబొరె మహేష్ తదితరులు పాల్గొన్నారు. వార్డు మెంబర్ గా జబొరె మహేష్ జైత్ పూర్ గ్రామ పంచాయతీలోని 4 వ వార్డు సభ్యుడిగా గ్రామానికి చెందిన యువ నాయకుడు జబొరె మహేష్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన మాట్లాడుతూ యువకుడైన తనను వార్డు సభ్యుడిగా గెలిపించాలని కోరాడు.

# నామినేషన్ వేసిన మాజీ సర్పంచ్

**వేద న్యూస్,చందుర్తి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శనివారం మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్, నామినేషన్ వేసారు. ఈ సందర్బంగా రమేష్ మాట్లాడుతూ,అతి పిన్న వయసులోనే అడవి బాట పట్టి ప్రజల హక్కుల కోసం పోరాడడని తెలిపాడు . కొన్ని సంవత్సరల క్రితం జనజీవన స్రవంతిలో కలిసి 2006 లో భారీ మెజారిటీ తో సర్పంచ్ గా కిష్టంపేట కు పలు సేవాలు అందించనన్నారు. పుట్టిన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలనే ఆలోచనతో,గ్రామ ప్రజలకు న్యాయం చేస్తానని సర్పంచ్ బరిలో దిగానన్నారు. అడవి బాట పట్టి ఎన్నో పోరాటాలు చేసి ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పనిచేయడానికి ప్రజా క్షేత్రంలో కి అడుగు పెట్టానన్నారు. గ్రామాభివృద్ధి ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన అనే లక్ష్యాలతో ముందుకు వస్తున్న నన్ను అభ్యున్నతి కోసం ప్రతి ఓటు ఆయుధంగా ఇవ్వాలని కోరాడు.రమేష్, విజయం సాధించాలని, కిష్టంపేట గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మనస్పూర్తిగా ఆశీస్సులు అందించాలని పలువురు కోరుతున్నారు.

# భద్రకాళి దేవస్థానాన్ని 'ప్రసాద్' లో చేర్చాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వినతి

**వేద న్యూస్, వరంగల్:**



భద్రకాళీ దేవస్థానాన్నీ శనివారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సందర్శించారు. ఆయనకు దేవాలయ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోత్కూరి మయూరి రాము, ఓరుగంటి పూర్ణ, తూర్పునూరు వీరన్న, భారతి వెంకటేశ్వర్, అనంతుల శ్రీనివాస్, మూగ శ్రీనివాస్,బింగి సతీష్ ఆలయ ఈవో ఆధ్వర్యంలో దేవాలయ ప్రధాన అర్చకులు శేషయ్య గారు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులచే ఆశీర్వదినం చేయించారు. అనంతరం ఆలయ ఈవో మరియు ప్రధాన అర్చకులు శేషయ్య ఆధ్వర్యంలో భద్రకాళి దేవస్థానాన్ని కేంద్ర ప్రభుత్వం "ప్రసాద్" పథకంలో చేర్చాలని వినతి పత్రం అందజేశారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రం నుంచి దేవాలయాలకు రావలసిన నిధులను విడుదల చేయాలని భద్రకాళి బోర్డు డైరెక్టర్ బృందం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డినీ కోరారు.

# అతివేగమే ప్రమాదం

- సురక్షిత ప్రయాణం కోసం తెలంగాణ పోలీస్ హెచ్చరిక

**హైదరాబాద్, వేద న్యూస్:**




అతివేగం రోడ్లపై ప్రమాదాల ప్రధాన కార ణమని తెలంగాణ పోలీస్ మరోసారి స్పష్టంగా చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన అవగా హన సందేశంలో "వేగంగా వెళ్లడం కాదు క్షేమం గా వెళ్లడం ముఖ్యం" అనే నినాదాన్ని ప్రజలకు చేరవేసింది. రోడ్డు నియమాలు పాటించకపోతే చిన్న తప్పిదం కూడా పెద్ద ప్రమాదానికి దారితీ స్తుందని అధికారులు హెచ్చరించారు. రోడ్లపై ప్రయాణిస్తూ స్పీడ్ పెంచడం వాహన నియ ంత్రణను తగ్గిస్తుందని పోలీస్ అధికారులు వివరి ంచారు. వేగం పెరిగే కొద్దీ డ్రైవర్ స్పందించే సమయం తగ్గిపోతుందని, ఆ క్షణాల్లో తీసుకునే చిన్న నిర్ణయమే జీవితాలను మార్చేస్తుందని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో డ్రైవర్ మాత్ర మే కాకుండా వాహనంలో ఉన్న కుటుంబ సభ్యులు, రోడ్డు మీద నడిచే వారు కూడా ప్రమా దంలో పడతారని పోలీసులు పేర్కొన్నారు. అతివేగం వల్ల జరిగే ప్రమాదాలు రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో స్పీడ్ డ్రైవింగ్‌ను పూర్తిగా నివారించాలనే సూచనను పోలీసులు పునరుద్ఘాటిస్తున్నారు. కేవలం కొన్ని నిమిషాలు ముందే చేరాలనే ఉద్దేశంతో వేగం పెంచడం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే పని అని అధికారులు స్పష్టంగా తెలిపారు. భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను మరింత తగ్గించుకోవచ్చని ట్రాఫిక్ శాఖ వివరించింది. రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని తెలంగాణ పోలీస్ తెలియజేసింది. వేగ నియంత్రణ పాటిస్తే అనేక కుటుంబాలకు నష్టం జరగకుండా కాపాడుకోవచ్చని అధికారులు అన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించడం కోసం పోలీసులు ఎప్పటికప్పుడు కష్టపడుతున్నారని, ప్రయాణించే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పాటిస్తూ "వేగం కంటే ప్రాణం ముఖ్యము" అనే సందేశంతో పోలీస్ శాఖ ప్రజలను అప్రమత్తం చేస్తో

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

# ఘోర రోడ్డు ప్రమాదం

- రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృతి
- ఎమ్మిగనూరు సమీపంలో జరిగిన దారుణం

**ఎమ్మిగనూరు, వేద న్యూస్ :**




కర్నూలు జిల్లాలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదుగురు ప్రాణాలను బలిగొంది. ఎమ్మిగనూరు సమీపంలోని కోటేకల్ వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడం వల్ల అవి పూర్తిగా దెబ్బతిని భయంకర స్థితికి చేరాయి. ప్రమాదం తీవ్రత అంతలా ఉండడంతో అక్కడికక్కడే ఐదుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉండటంతో ప్రాంతమంతా విషాద వాతావరణం నెలకొంది. ఈ ఘటన స్థానికంగా భారీ ఆవేదనకు కారణమైంది. ప్రమాదంలో మరి కొందరు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. వారు ప్రయాణిస్తున్న కార్లలో ఉన్నవారిని స్థానికులు వెంటనే సహాయ చర్యలు చేపట్టి బయటకు తీసి అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన వారిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొంత మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు వాహనాల అవశేషాలను పక్కకు తొలగించి రహదారిపై ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తెచ్చారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, మృతులు కర్ణాటక రాష్ట్రంలోని చిక్కహొసల్లి గ్రామ నివాసులు అని గుర్తించారు. వారు కోలార్ జిల్లా నుంచి మంత్రాలయ దేవాలయ దర్శనం కోసం బయలు దేరిన సందర్భంగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోం ది. ఆధ్యాత్మిక యాత్రలో ఇలాంటి దురదృష్టకర సంఘటన జరగడంతో వారి కుటుంబాల్లో తీవ్ర శోకం నెలకొంది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో రోడ్డు ఇరు వైపులా వాహనాల జోరును పరిగణనలోకి తీసుకుని పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలియరాలేదు. వేగం, దృష్టి భ్రమ, వాహన నియంత్రణ లోపం లేదా రోడ్డుపై అకస్మాత్తుగా వచ్చిన అడ్డంకి%ి% ఏ అంశం పాత్ర వహించిందనే దానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. సీసీ కెమెరా ఫుటేజీలు, సాక్షుల వాంగ్మూలాలను సేకరిస్తూ కేసును ముందుకు తీసుకెళ్తున్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేస్తున్న స్థానికులు రహదారులపై మరింత అప్రమత్తత అవసరం ఉందని చెబుతున్నారు. ఈ ప్రమాదం రహదారుల భద్రతపై మరోసారి ఆందోళనలు రేపింది.

# అమరావతి అంతులేని కథేనా?

- భూసేకరణపై చంద్రబాబును అంబటి రాంబాబు తీవ్రమైన విమర్శలు
- అమరావతిలో భూముల ధరలు పడిపోయాయని వ్యాఖ్య

**అమరావతి, వేద న్యూస్:**



అమరావతి రాజధాని ప్రాజెక్టు విస్తరణ కోసం మరో దశ భూసేకరణకు ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో స్పందించారు. అమరావతి కథ ఇక "అంతులేని కథ"గా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిలో భూముల ధరలు గణనీయంగా పడిపోయాయని ఆరోపించారు. రాజధాని పేరుతో ప్రజలను మభ్యపెడుతూ దోపిడీకి పాల్పడుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పటికే అమరావతి రైతులు 35 వేల ఎకరాల భూములను స్వచ్ఛందంగా ఇచ్చారని, ప్రభుత్వ భూములతో కలిపి 50 వేల ఎకరాలతో ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నిర్మిస్తానని చంద్రబాబు చేసిన హామీలను గుర్తుచేశారు. ఇలాంటి భారీ భూములు ఇప్పటికే ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పుడు, మళ్లీ భూసేకరణ ఎందుకు? అని అంబటి ప్రశ్నించారు. స్పష్టత లేకుండా పదేపదే భూసేకరణ గురించే చర్చించడం రైతుల్లో తీవ్ర అనుమానాలను రేకెత్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఇవ్వకపోవడంతో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని అంబటి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరుతో రైతులు భారీగా నష్టపోతున్నారని, రాజధాని పేరుతో రాజకీయ లాభాల కోసం భూసేకరణను పునరావృతం చేయడం తగదని ఆయన హెచ్చరించారు. అమరావతి భవిష్యత్‌పై రాష్ట్రంలో మళ్లీ వేడెక్కుతున్న రాజకీయ చర్చలకు ఈ వ్యాఖ్యలు నాంది పలికాయి.

# విశాఖ కేజీహెచ్‌లో అగ్నిప్రమాదం

- 45 మంది రోగులను సురక్షితంగా తరలించిన సిబ్బంది అప్రమత్తత
- గుండె జబ్బుల విభాగంలోని ఏసీ నుంచి మంటలు
- పొగతో వార్డు మొత్తం అల్లకల్లోలం

**అమరావతి, వేద న్యూస్:**




విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో శనివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదం తృటిలో పెద్ద ప్రమాదాన్ని తప్పించింది. గుండె జబ్బుల విభాగానికి చెందిన ఆఫీస్ రూమ్‌లో ఉన్న ఏసీలో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగడంతో వార్డు మొత్తం దట్టమైన పొగలు అలుముకున్నాయి. ప్రమాదం సంభవించగానే అక్కడి రోగులు, సహాయకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పొగ కారణంగా కొందరికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగింది. అయితే ఆసుపత్రి సిబ్బంది అత్యంత వేగంగా స్పందించారు. అగ్నిమాపక శాఖకు సమాచారం చేరవేసిన వెంటనే, వార్డు లోని 45 మంది రోగులను హుటాహుటిన వేరే బ్లాక్‌కు తరలించి సురక్షితంగా కాపాడారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తి స్థాయిలో అదుపు చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఏసీలో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని కేజీహెచ్ సూపరింటెండెంట్ ధృవీకరించారు. సిబ్బంది అప్రమత్తతతో ప్రాణాపాయం తప్పినప్పటికీ, ఇలాంటి ప్రమాదాలు కేజీహెచ్‌లో తరచూ జరుగుతుండటంపై రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో ఎలక్ట్రికల్ సేఫ్టీ, పరికరాల సంరక్షణపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం

- వైద్యుడు ఏకంగా రూ.14.61 కోట్లు కోల్పోయిన సంచలన ఘటన
- ఫేస్‌బుక్ పరిచయం - టెలిగ్రామ్‌కు మారిన మాటలు, అక్కడి నుంచి కోట్ల రూపాయల మోసం
- తెలంగాణలోనే అతిపెద్ద వ్యక్తిగత సైబర్ ఫ్రాడ్ కేసు - టీజీసీఎస్‌బీ దర్యాప్తు వేగవంతం

**హైదరాబాద్, వేద న్యూస్ :**



ఆన్‌లైన్ పెట్టుబడుల పేరిట జరుగుతున్న సైబర్ మోసాలు ఎంత ఉధృతంగా పెరుగుతున్నాయో చూపే సంచలన ఉదంతం హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. నకిలీ షేర్ ట్రేడింగ్ నమ్మి ఓ ప్రముఖ వైద్యుడు రూ.14.61 కోట్లకు పైగా మోసపోయిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వ్యక్తిగతం గా ఇంత భారీ మొత్తం కోల్పోయిన కేసు తెలంగాణ సైబర్ నేర చరిత్రలో ఇదే మొదటిసారి అని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇప్పటికే కేసు నమోదు చేసి అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తు వివరాల ప్రకారం, ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్‌కు చెందిన ఆ వైద్యుడికి ఆగస్టు 27న ఫేస్‌బుక్ మెసెంజర్‌లో 'మోనికా మాధవన్' అనే పేరుతో ఓ మహిళ పరిచయమైంది. తన విడాకుల కేసు, వ్యక్తిగత సమస్యల కథలతో సానుభూతి పొందిన ఆ మహిళ, తర్వాత చాట్‌ను టెలిగ్రామ్‌కు మార్చి, తాను షేర్ ట్రేడింగ్‌లో నిపుణురాలని, రోజూ లక్షల్లో సంపాదిస్తున్నానని నమ్మబలికింది. పెట్టుబడి పెడితే తక్షణమే లాభాలు వస్తాయని చెప్పడంతో వైద్యుడికి నెమ్మదిగా నమ్మకం పెరగడం ప్రారంభమైంది. మహిళ సూచించిన నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసిన ఆయన, తొలి విడతగా 30 లక్షలు పెట్టుబడి పెట్టారు. ఆ పెట్టుబడికి వెంటనే వర్చువల్ ఖాతాలో రూ. 8.6 లక్షల లాభం చూపించడంతో బాధితుడి విశ్వాసం మరింత బలపడింది. అందులోంచి రూ. 85 వేలు విత్‌డ్రా చేసుకునేందుకు కూడా కేటుగాళ్లు అవకాశం ఇచ్చారు. దీన్ని నిజమైన ట్రేడింగ్‌గా నమ్మిన వైద్యుడు, మరింత లాభాల ఆశతో బ్యాంకు రుణాలు, స్నేహితుల వద్ద అప్పులు చేసి విడతల వారీగా మొత్తం రూ.14 కోట్లకు పైగా నిధులు జమ చేశారు. కొన్ని వారాల్లోనే ఆయన వర్చువల్ బ్యాలెన్స్ రూ.34 కోట్లకు పెరిగిందని చూపించి, మరింత డబ్బు పెట్టాలని కేటుగాళ్లు ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. అయితే డబ్బు విత్‌డ్రా చేసుకో వాలనగానే 'పన్నుల కింద రూ.7.5 కోట్లు చెల్లించాలి' అని సైబర్ కేటుగాళ్లు కొత్త డిమాండ్ పెట్టారు. ఈ అనుమానాస్పద ప్రవర్తనపై వైద్యుడు ప్రశ్నించడం ప్రారంభించగానే, 'మోనికా మాధవన్' పూర్తిగా స్పందించడం మానేసింది. దీంతో తాను భారీ మోసానికి గురయ్యానని గ్రహించిన బాధితుడు టీజీసీఎస్‌బీని ఆశ్రయించారు. సైబర్ అధికారులు కేసు నమోదు చేసి, డబ్బు వెళ్లిన ఖాతాలు, డిజిటల్ ట్రైల్, విభిన్న రాష్ట్రాల్లో ఉన్న సైబర్ గ్యాంగ్‌ల అనుసంధానాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అధికారులు విద్యావంతులు, ప్రొఫెషనల్స్ కూడా సోషల్ మీడియా పెట్టుబడి వలలో చిక్కుకుంటున్న నేపథ్యంలో మరింత అప్రమత్తత అవసరమని సూచిస్తున్నారు.

# హిందూపురం పర్యటనలో నారా బ్రాహ్మణి

- పాఠశాలలకు హెరిటేజ్ సంస్థ భారీ విరాళాలు
- 'హిందూపురం అంటే నందమూరిపురం" బ్రాహ్మణి వ్యాఖ్య
- పాఠశాలలకు కంప్యూటర్లు, ప్రింటర్లు అందజేసిన హెరిటేజ్ ఫుడ్స్

**అమరావతి, వేద న్యూస్:**



హిందూపురం నియోజకవర్గానికి రావడం తన పుట్టింటికి వస్తున్నంత ఆనందంగా ఉందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి అన్నారు. ఆమె శనివారం చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం మండలాల్లో పర్యటించి ప్రజలను పలకరించారు. పర్యటనలో భాగంగా హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర అవసరమైన ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "హిందూపురం అంటే నందమూరిపురం. మా తాత నందమూరి తారక రామారావు, పెదనాన్న హరికృష్ణ, తండ్రి బాలకృష్ణ ఈ నేలకు ప్రాతినిధ్యం వహించారు. ఈ నియోజకవర్గం మా కుటుంబంతో ఉన్న బంధం ఎంతో ప్రత్యేకం" అని ఆమె గుర్తుచేశారు. విద్యారంగ అభివృద్ధికి భవిష్యత్తులో మరింత సహకారం అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. విద్య అనేది విలువలతో కూడి ఉండాలని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు మంచి అవకాశాలు సృష్టించుకోవడానికి మౌలిక వసతులు బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే ఈ విరాళాలను అందజేస్తున్నామని బ్రాహ్మణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిలమత్తూరు జూనియర్ కళాశాల, లేపాక్షి మండలం కుర్లపల్లి, పూలకుంట ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ముఖ్యంగా లేపాక్షి నవోదయ పాఠశాలలో హెరిటేజ్ సంస్థ ఏర్పాటు చేసిన సోలార్ గీజర్ వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆమెకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. పర్యటనలో టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# దిత్వా తుపాన్‌పై ప్రభుత్వ అప్రమత్తత



**అమరావతి, వేద న్యూస్:**

- విపత్తు నిర్వహణ శాఖ అధికారులతో సమీక్ష చేసిన మంత్రి అనిత

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడి ఉత్తర దిశలో వేగంగా కదులుతున్న దిత్వా తుపాన్ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖతో మంత్రి అనిత వంగలపూడి సమీక్ష నిర్వహించి, తుపాన్ ప్రభావం ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తీర ప్రాంతాలు, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు, గాలివానలు తీవ్రత సాధించే అవకాశం ఉన్నందున ఏ చిన్న నిర్లక్ష్యానికీ తావు ఇవ్వొద్దని మంత్రి పేర్కొన్నారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో బలగాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించేందుకు ఈ బలగాలు పూర్తిస్థాయి సామగ్రితో సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అనుక్షణం అప్‌డేట్‌లతో పహారా కాస్తూ ప్రజలకు ముందస్తు హెచ్చరికలు అందించాలని సూచించారు. విద్యుత్, రహదారి, నీటి సరఫరా, పంటల రక్షణ వంటి అంశాలలో విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు, గాలులు ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇంట్లోనే ఉండాలని మంత్రి హెచ్చరించారు. తుపాన్ సమీపిస్తున్న తరుణంలో అవసరం లేని ప్రయాణాలు పూర్తిగా మానుకోవాలని, నీటిముంపు ప్రాంతాలు, చెరువుల సమీపాలు, బీచ్ ప్రాంతాలకు వెళ్లకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని మంత్రి తెలిపారు. అవసరమైన చోట్లో ప్రాథమిక సహాయక కేంద్రాలు, వైద్య బృందాలు సిద్ధంగా ఉండేలా అధికారులకు దిశానిర్దేశం చేసినట్టు తెలిపారు. అత్యవసర సహాయ చర్యల కోసం ప్రభుత్వం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్లు అందుబాటులోకి తెచ్చింది. ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చినా 112, 1070, 1800-425-0101 నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చని మంత్రి అనిత వంగలపూడి చెప్పారు. తుపాన్ దిశ, తీవ్రతపై ప్రభుత్వం నిరంతరం పరిశీలన కొనసాగిస్తోందని, ప్రజల భద్రతే ప్రాధాన్యమని స్పష్టం చేశారు. తుపాన్ సమయంలో ప్రజలు అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది.

# ఏపీకి కొత్త సీఎస్ నియామకం

**అమరావతి, వేద న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కొత్త ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి జి. సాయిప్రసాద్ నియమితులయ్యారు. 2026 మార్చి 1వ తేదీన ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వ్యవహారాలు నిర్వహిస్తున్న సీఎస్ కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించింది. ఈ పొడిగింపుతో ఆయన 2026 మార్చి 28 వరకు పదవిలో కొనసాగనున్నారు. ఇందుకు సంబంధించిన జీవో నెంబర్ 2230 విడుదలైంది.అలాగే రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో భాగంగా పది మంది డిప్యూటీ కలెక్టర్లకు కొత్త నియోజకవర్గాల్లో పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం మరో ఉత్తర్వును జారీ చేసింది. దీనికి సంబంధించిన జీవో ఆర్టీ నెంబర్ 2228 ను ప్రధాన కార్యదర్శి విజయానంద్ ప్రకటించారు.

# తొలి వన్డే.. సచిన్ రికార్డు దాటాలని కింగ్ కోహ్లీ లక్ష్యం

**వేద న్యూస్ డెస్క్:**

భారత్ – దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్‌కు రంగం సిద్ధమైంది. ఆదివారం జరగనున్న తొలి వన్డే కోసం టీమిండియా ఆటగాళ్లు నెట్స్‌లో కసరత్తులు చేస్తున్నారు. ముఖ్యంగా రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ భారీగా చెమటోడుస్తూ ప్రత్యేక సాధన చేశాడు. ఈ మ్యాచ్‌లో శతకం బాదితే వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 'ఆల్‌టైమ్ రికార్డు'ను కోహ్లీ అధిగమించనున్నాడు. డౌన్‌అండర్ పర్యటనలో డకౌట్లతో ఇబ్బంది పడ్డ కోహ్లీ.. ఆఖరి వన్డేలో అజేయ అర్ధశతకంతో మళ్లీ ఫామ్ అందుకున్నాడు. వచ్చే వన్డే ప్రపంచకప్ దృష్ట్యా ప్రతి ఇన్నింగ్స్ కీలకం కావడంతో రాంచీలో పెద్ద స్కోర్ పెట్టాలని విరాట్ కృతనిశ్చయంతో ఉన్నాడు. రెండు సంవత్సరాల క్రితం న్యూజిలాండ్‌పై చేసిన సూపర్ సెంచరీతో సచిన్ (49 సెంచరీలు) రికార్డును సమం చేసిన కోహ్లీ.. ఆఫ్రికాపై అదే రీతిలో ప్రదర్శించాలని కెప్టెన్ రాహుల్, కోచ్ గంభీర్ నమ్ముతున్నారు. రాంచీలో 64 పరుగులు చేసినా ఆయన ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లలో 10 వేల పరుగుల క్లబ్‌లోకి చేరతాడు. ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 9,936 రన్స్ ఉన్నాయి. ఈ జాబితాలో ఎంఎస్ ధోనీ 7,669 రన్స్‌తో రెండో స్థానంలో నిలిచాడు. సొంత గడ్డపై కోహ్లీ ఫిబ్రవరి తర్వాత ఇదే తొలి వన్డే. తొమ్మిది నెలల విరామం తర్వాత అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. నెట్స్‌లో అన్ని




రకాల షాట్లను ప్రాక్టీస్ చేస్తూ ఫుట్‌వర్క్, బ్యాక్‌ఫుట్ ట్రైనింగ్‌పై దృష్టి పెట్టాడు. విరాట్‌తో పాటు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్ కూడా విస్తృతంగా సాధన చేశారు. శుభ్‌మన్ గిల్ దూరంగా ఉండడంతో యశస్వీ – రోహిత్ ద్వయం ఓపెనింగ్ బాధ్యతలు చేపట్టనుంది. టీమిండియా స్క్వాడ్: రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్ – వికెట్ కీపర్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, కుల్దీప్ యాదవ్, నితీశ్ రెడ్డి, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ

# ఫైనల్‌లో శ్రీకాంత్ దూసుకెళ్తూ..

## – యువకెరటం తన్వీకి అడ్డంకి

**వేద న్యూస్ డెస్క్:**



ప్రతిష్ఠాత్మక సయ్యద్ మోడీ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీల్లో భారత స్టార్ కిడాంబి శ్రీకాంత్ తన దూకుడు కొనసాగించాడు. తొలి నుంచీ శక్తివంతమైన ఆటతీరుతో ప్రత్యర్థులను మట్టికరిపిస్తున్న అతడు.. అర్ధాంతర పోరులో సహచర ఆటగాడు మిథున్ మంజు నాథ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరాడు. మొదటి సెట్లో ఆధిపత్యం ప్రదర్శించిన శ్రీకాంత్ తరువాత సెట్లో స్వల్ప వెనుకబాటు ఎదుర్కొన్నా.. నిర్ణయాత్మక మూడో సెట్లో జోరును పెంచి విజయం అందుకున్నాడు. టైటిల్ పోరులో తనకంటే తక్కువ ర్యాంక్ ఉన్న ప్రత్యర్థిని ఎదుర్కోనున్నాడు. ఇక మహిళల విభాగంలో ఈ టోర్నీకి వెలుగులు అంచిన యువకెరటం తన్వీ శర్మ సెమీఫైనల్లో మాత్రం తడబడింది. ముందురౌండ్లలో వరుస విజయాలతో అందరి దృష్టిని ఆకర్షించిన ఆమె.. కీలక సందర్భాల్లో రక్షణాత్మక ఆటలో జారిపోవడంతో హీనాకు పరాజయం చెందింది. స్కోరు పరంగా కూడా తన్వీ సాధారణ స్థాయిలోనే నిలిచింది. మరో భారత యువ షట్లర్ ఉన్నాటి హుడా కూడా అర్ధాంతర పోరులోనే నిష్క్రమించింది. ప్రత్యర్థి దూకుడు, నెట్ ఆట కుదరకపోవడంతో రెండుసెట్లలోనే ఓటమి చవిచూసింది. మరోవైపు మహిళల డబుల్స్‌లో త్రీసా జాలీ – గాయత్రీ గోపిచంద్ జంట అద్భుత ప్రతిభ కనబరిచింది. మలేషియా జంటను వరుస సెట్లలో ఓడించి ఫైనల్‌కు చేరింది. సయ్యద్ మోడీ పోటీల్లో భారత క్రీడాకారుల రాణింపు దేశీయ బ్యాడ్మింటన్ శక్తిని మరోసారి చాటిచెప్పిందని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి.

# కెనడాపై గోల్స్ వర్షం..

## – తొమ్మిదోసారి తుది పోరులో టీమిండియా



**వేద న్యూస్ డెస్క్:**

సుల్తాన్ అజ్లాన్ షా కప్ హాకీ టోర్నీలో భారత జట్టు మరొకసారి అదిరి పోయే ప్రదర్శన చేసింది. మలేషియా వేదికగా జరుగుతున్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో లీగ్ దశ నుంచే గోల్స్ వర్షం కురిపిస్తూ ప్రత్యర్థులకు చెక్‌పెట్టి వస్తున్న టీమిండియా, సెమీఫైనల్లో కూడా అదే దూకుడు కొనసాగించింది. శనివారం జరిగిన పోరులో కెనడాపై ఏకపక్ష ఆధిపత్యం ప్రదర్శించిన భారత్ 14–3 తేడాతో గెలిచి రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి ఫైనల్ బరిలోకి దూసుకెళ్లింది. ఇప్పటికే ఐదు సార్లు విజేతగా నిలిచిన భారత్ ఈసారి కూడా కోరికలతోనే తుది పోరుకు సిద్ధమవుతోంది. శనివారం మ్యాచ్ ఆరంభమైన నిమిషాల్లోనే భారత్ గోల్ సందడి ప్రారంభించింది. నాలుగో నిమిషంలో నీలకంఠ శర్మ ప్రత్యర్థి రక్షణను ఛేదించి తొలి గోల్ అందించాడు. వెంటనే రాజేందర్‌సింగ్ మరో గోల్ సాధించడంతో టీమిండియా 2–0 ఆధిక్యంలోకి వెళ్లింది. 11వ నిమిషంలో కెనడా ఆటగాడు బ్రెండన్ గురాలిక్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చి తొలుత ప్రతిఘటన చూపించినా భారత్ వేగం కాస్త కూడా తగ్గలేదు. జుగురాజ్‌సింగ్, అమిత్ రోహిదాస్ వరుసగా గోల్స్ సాధించడంతో తొలి అర్ధభాగం ముగిసే సమయానికి భారత్ 4–1 ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది.రెండో అర్ధ భాగంలోనూ భారత్ ఆధిపత్యమే కొన సాగింది. కెనడా ఒక్కోసారి ప్రతిస్పందించినా భారత జట్టు రక్షకులు, ముందుజట్టు సమన్వయం అద్భుతంగా సాగింది. మూడో భాగంలో కెనడా మరొక గోల్ సాధించినప్పటికీ అప్పటికే భారత్ భారీ ఆధిక్యం లో ఉంది. 56వ నిమిషంలో సంజయ్ గోల్ కొట్టగా, 57వ, 59వ నిమిషాల్లో అభిషేక్ రెండు గోల్స్ సాధించి మ్యాచ్‌ను పూర్తిగా భారత్ వైపు తిప్పాడు. చివరకు 14–3తో కెనడాను మట్టికరిపించిన టీమిండియా ధైర్యంగా ఫైనల్‌కు చేరుకుంది.లీగ్ దశలో బెల్జియం చేతిలో పరాజయం చవిచూసిన హర్మన్‌ప్రీత్‌సింగ్ సేన ఆ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనే సంకల్పంతో ఉంది. ఆదివారం జరిగే తుది పోరులో అదే బెల్జియంతో తలపడనున్న భారత్ ఈసారి తప్పక గెలిచి ఆచిరకాలంగా ఎదురుచూస్తున్న కప్‌ను మళ్లీ ఎత్తాలని లక్ష్యంగా పెట్టుకుంది. 1985, 1991, 1995, 2009, 2010ల్లో భారత్ సుల్తాన్ అజ్లాన్ షా కప్‌ను ఒడిసిపట్టగా 2008, 2016, 2019 పోటీల్లో రన్నరప్‌గా నిలిచింది. ఈసారి జట్టు ప్రదర్శన చూస్తుంటే ఆరవ విజేతగా నిలిచే అవకాశం మరింత బలపడిందని హాకీ వర్గాలు భావిస్తున్నాయి.

# ఐపీఎల్ వేలంపై అనాసక్తి..

## – ఆర్సీబీ మాజీ సారథి సంచలన నిర్ణయం

**వేద న్యూస్ డెస్క్:**



పంతొమ్మిదో ఐపీఎల్ సీజన్ కోసం జరగబోయే చిన్నస్థాయి క్రీడాకారుల వేలానికి ముందే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ నాయకుడు ఫాఫ్ డుప్లెసిస్ అందరినీ ఆశ్చర్యపరిచే నిర్ణయం తీసుకున్నాడు. ఈసారి వేలంలో తన పేరు పెట్టుకోవడం లేదని, కొత్త జాతీయేతర లీగ్‌లో ఆడాలనే కోరికతో ఈ నిర్ణయం తీసుకున్నానని వెల్లడించాడు. ఎన్నేళ్లుగా ఐపీఎల్‌లో ఆడిన అనుభవం తన జీవితంలో ఎంతో ప్రత్యేకమని, కానీ కొత్త సవాలు స్వీకరించాలనే ఉద్దేశ్యంతో ఈసారి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని పేర్కొన్నాడు. గల్ఫ్ ప్రాంతంలోని అబుధాబీలో డిసెంబర్ పదహారున వేలం జరగనుండగా, జట్లు తమ అవసరాలకు అనుగుణంగా ఆటగాళ్లను ఎంచుకునేందుకు సిద్ధమవుతున్నాయి. ఇదే సమయంలో డుప్లెసిస్ తన నిర్ణయంతో అభిమానులను అవాక్కయ్యేలా చేశాడు . "పద్నాలుగు సంవత్సరాలపాటు ఐపీఎల్‌లో ఆడాను. నాకు ఎన్నో అనుభవాలు, మధుర క్షణాలు, అద్భుతమైన సహచరులు, మరెన్నో స్నేహితులు దక్కాయి. భారతదేశం నాకు ఇచ్చిన ప్రేమ, గౌరవం మరువలేనిది. ఈసారి మాత్రం వేలంలో పాల్గొనడం లేదు.

# 'నువ్వు నాకు నచ్చావ్' మరోసారి వెండితెరపై



**వేద న్యూస్ డెస్క్:**

తెలుగు ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న కుటుంబ హాస్య చిత్రం నువ్వు నాకు నచ్చావ్ మళ్లీ వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. వెంకటేష్ – ఆర్తి అగర్వాల్ జంట నటించిన ఈ అద్భుత చిత్రం, ఇప్పుడు నూతన సంవత్సర కానుకగా 4కే రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. జనవరి 1న రీ – రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ చిత్రం కేవలం తెలుగు రాష్ట్రాలలోనే కాదు, ఆస్ట్రేలియా, యూరప్, యూకే వంటి దేశాల్లో కూడా తిరిగి విడుదల కానుండడం ప్రత్యేకతగా మారింది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ రాసిన హాస్యభరితమైన సంభాషణలు, కుటుంబ భావోద్వేగాలు ఈ సినిమాను తెలుగు సినీ ప్రపంచంలో శాశ్వత క్లాసిక్‌గా నిలిపాయి. వెంకటేష్ సహజ అభినయం, అతని టైమింగ్ హాస్యం ఈ సినిమాకు మరింత మెరుగులు దిద్దాయి. దర్శకుడు విజయభాస్కర్ సున్నితమైన కథనంతో రూపొందించిన ఈ చిత్రానికి కోటి అందించిన సంగీతం కూడా ప్రధాన బలం. ప్రతి ఇంట్లో వినిపించే పాటలు, ప్రతి యువకుడు పలికే డైలాగులుఇవన్నీ ఈ సినిమాను నిజమైన 'ఎవర్‌గ్రీన్' హిట్‌గా నిలిపాయి. స్రవంతి మూవీస్ నిర్మించిన ఈ సినీరత్నం, అదే సంస్థ ద్వారా తాజా సాంకేతికతతో అద్భుతమైన చిత్ర నాణ్యతతో మళ్లీ విడుదలవుతోంది. రీ– రిలీజ్ ప్రకటన వచ్చి నిమిషాల్లోనే సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగులు ట్రెండ్ అయ్యాయి. అభిమానులు తమకుఅతని టైమింగ్ హాస్యం ఈ సినిమాకు మరింత మెరుగులు దిద్దాయి. దర్శకుడు విజయభాస్కర్ సున్నితమైన కథనంతో రూపొందించిన ఈ చిత్రానికి కోటి అందించిన సంగీతం కూడా ప్రధాన బలం. ప్రతి ఇంట్లో వినిపించే పాటలు, ప్రతి యువకుడు పలికే డైలాగులుఇవన్నీ ఈ సినిమాను నిజమైన 'ఎవర్‌గ్రీన్' హిట్‌గా నిలిపాయి "ఇది కేవలం సినిమా కాదు%ొ% ఒక భావన" అంటూ చిత్ర యూనిట్ అభిమానులకు సందేశం పంపింది. కొత్త సంవత్సరం రోజున తెలుగు ప్రేక్షకులకు బాల్య – యౌవన జ్ఞాపకాలను తిరిగి తీసుకురాబోతున్న ఈ క్లాసిక్‌కు ఇప్పటికే భారీ క్రేజ్ కనిపిస్తోంది.

# రాజమౌళి – మహేశ్ సినిమా టైటిల్ వివాదానికి సర్దుబాటు..

## – తెలుగులో కొత్త పేరు ఖరారు కానున్నది

**వేద న్యూస్ డెస్క్:**

మహేశ్ బాబు – రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ప్రపంచ స్థాయి యాక్షన్ అడ్వెంచర్ చిత్రం వారణాసిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టైటిల్ ప్రకటించినప్పటి నుంచి సోషల్ మీడియాలో సంచలనం రేపిన ఈ ప్రాజెక్ట్, మరోవైపు టైటిల్ వివాదంతో కూడా వార్తల్లో నిలిచింది. తెలుగులో ఈ పేరును ఇప్పటికే మరో నిర్మాణ సంస్థ రిజిస్టర్ చేసుకుందనే సమాచారం పెద్దఎత్తున ప్రచారం అయ్యింది. తాజాగా ఈ టైటిల్ వివాదం క్లియర్ అయినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల ప్రకారం, ఆ నిర్మాణ సంస్థ ఈ టైటిల్‌ను తెలుగులో మాత్రమే రిజిస్టర్ చేసుకోవడంతో, రాజమౌళి – మహేశ్ బాబు సినిమా బృందం తెలుగులో స్వల్ప మార్పు చేయాలని నిర్ణయించుకుంది. అందువల్ల తెలుగు వెర్షన్‌ను 'రాజమౌళి వారణాసి' అనే పేరుతో విడుదల చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇతర భాషల్లో మాత్రం ఎలాంటి మార్పులు ఉండవు. హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, అంతర్జాతీయ వెర్షన్లలో ఈ చిత్రాన్ని 'వారణాసి' అనే అసలు టైటిల్‌తోనే విడుదల చేయనున్నారని టాలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. మహేశ్ బాబు




గతంలో చేసిన ఖలేజా సినిమా సమయంలో కూడా ఇలాగే టైటిల్ సమస్య రావడంతో, చివరకు 'మహేశ్ ఖలేజా' పేరుతో విడుదల చేశారు. అదే పద్ధతిని ఈసారి రాజమౌళి బృందం అనుసరించబోతోందని అంచనాలు. చిత్ర బృందం ఈ విషయంపై త్వరలోనే అధికారిక ప్రకటన ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ప్రభాస్ లుక్‌ను సర్‌ప్రైజ్‌గా ఉంచేందుకు ఆరు నెలలు దూరం?..



**వేద న్యూస్ డెస్క్:**

ప్రభాస్ – సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ చిత్రం స్పిరిట్పై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. షూటింగ్ ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ఈ చిత్రం చుట్టూ అనేక ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. అందులో ప్రధానంగా చర్చనీయాంశంగా మారినది ం దర్శకుడు సందీప్ వంగా ప్రభాస్ లుక్‌ను ఆరు నెలల పాటు పూర్తిగా గోప్యంగా ఉంచబోతున్నాడు! తాజా సమాచారం ప్రకారం, స్పిరిట్ సినిమాలో ప్రభాస్ కనిపించే పాత్ర చాలా ప్రత్యేకంగా ఉండనుందని, ఆయన లుక్‌ను ముందుగానే లీక్ కాకుండా ఉండేందుకు దర్శకుడు ఆరు నెలలపాటు ఎలాంటి బహిరంగ కార్యక్రమాలకు, పబ్లిక్ ఈవెంట్లకు హీరో హాజరు కాకూడదని సూచించినట్లు తెలుస్తోంది. ఎయిర్‌పోర్ట్, ప్రచార కార్యక్రమాలు వంటి ప్రదేశాల్లో ప్రభాస్ కనిపిస్తే, అభిమానులు లేదా ఫోటోగ్రాఫర్లు కొత్త లుక్‌ను పట్టేసే ప్రమాదం ఉండటంతో, ఈ నిర్ణయం తీసుకున్నారని వార్తలు చెబుతున్నాయి. ఈ నిర్ణయం ప్రభాస్ అభిమానుల్లో కొంత మిస్సింగ్ ఫీలింగ్ తీసుకువచ్చినా, మరోవైపు సందీప్ వంగా ప్రభాస్‌ను ఏ విధంగా కొత్తగా చూపించబోతున్నారో అన్న ఉత్కంఠను మరింత పెంచుతోంది. స్పిరిట్లో ప్రభాస్ పాత్ర ఆయన కెరీర్‌లోనే అత్యంత భిన్నమైనదిగా ఉండబోతుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రంలో త్రిప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్ రాజ్, కాంచన వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ప్రభాస్‌ను ఇలా గోప్యంగా దాచేయడం ఇంతకు ముందు ఏ దర్శకుడు చేయకపోవడం ప్రత్యేక చర్చగా మారింది. అందుకే స్పిరిట్ లుక్ రివీల్ కోసం అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు.